క్లుప్తంగా

ఫిర్యాదుపై విచారణ

ఆత్మకూరు(ఎం): ఆస్తి పంపకాల అనంతరం కుమారులు పోషించడం లేదంటూ ఆత్మకూరు (ఎం) మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కోల అండమ్మ ఈ నెల 16న భువనగిరి ఆర్డీఓకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆర్డీఓ భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్‌లు వెంకటేషం, నర్సింగరావు ఆ ఫిర్యాదుపై ఆదివారం గ్రామ పెద్దల సమక్షంలో విచారణ జరిపారు. తల్లికొడుకులకు రాజీ కుదిర్చారు. ఒక్కో కుమారుడు నెలకు రూ. 1500లు, క్వింటా బియ్యం అందజేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమురవెల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన నీల లింగయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 2లక్షల ఎల్‌ఓసీని ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు ప్రకాష్, నాయకులు బందెల రాములు, బత్తుల వెంకటేశం, పులిపలుపుల వీరస్వామి, బత్తిని నాగరాజు, నరేష్, నీల పవన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న పోలేబోయిన లింగయ్య

అడ్డగూడూరు : మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య అధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీమంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మరుసోజు రవీంద్రచారి, ఉపాధ్యాక్షుడిగా నల్లబెల్లి వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా వేముల సైదులు, కోశాధికారిగా మర్త ఆంజనేయులు, ముఖ్య సలహాదారులుగా అంబటి బాల్ రెడ్డి, లను ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సభ్యులుగా మద్ది రాజు, పడల అంజయ్య, చేవిక శ్రీను, వల్లపు లింగస్వామి, సొట్టు నర్సింహ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం కమిటీ..

రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా రావి కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రేకులపల్లి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శగా పెంటపర్తి కమలాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కత్తుల అంజిరెడ్డి, ఆలేటి దామోదర్‌రెడ్డి, కోశాధికారిగా ఆర్ రాంరెడ్డి ఎన్నుకున్నట్లు తెలిపారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 18న ఇందిరాపార్క్‌లో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ పిలుపునిచ్చారు. ఆదివారం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రవివర్ధన్, రామచంద్రయ్య, కుమార్, నాగరాజు, వెంకటేశం, బాలకృష్ణారెడ్డి ఉన్నారు.

బలగం సినిమా ప్రదర్శన

అడ్డగూడూరు : మండలకేంద్రంలోని బొడ్రాయి వీధిలో కాంగ్రెస్ జిల్లా యువజన నాయకుడు బైరెడ్డి సందీప్ రెడ్డి అధ్వర్యంలో ఆదివారం రాత్రి ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా ఒక్కదగ్గర చేరి బ లగం సినిమాను వీక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వెలుగు శిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి యాదగిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

19న సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు(ఎం) : ఈ నెల 19న మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం ఎంపీడీఓ బి. యాదగిరి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం అధ్యక్షతన జరుగు సమావేశానికి వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ప్రశాంతంగా మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్ష

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 6వ తరగతికి, మధ్యాహ్నం 7 నుంచి 10వ తరగతి వరకు పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో 6వ తరగతికి 122 మంది దరఖాస్తు చేసుకోగ 87 మంది, 7 నుంచి 10వ తరగతికి 105 మందికి గాను 71 మంది పరీక్షకు హాజరయ్యాయని తెలిపారు.

సకల వసతులతో సర్కారు బడి

- మన ఊరు–మన బడితో మారిన జనంపల్లి ప్రాథమిక పాఠశాల రూపురేఖలు
- రూ.6.77లక్షలతో ఆధునీకరణ పనులు
- ప్రైవేట్‌కు దీటుగా వసతులు



జనంపల్లి ప్రాథమిక పాఠశాల



పాఠశాలలో ఏర్పాటు చేసిన డ్యుయల్ డెస్క్ బెంచీలు

రామన్నపేట : సర్కారు బడుల అభివృద్ధే లక్ష్యంగా పేద, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 'మన ఊరు– మన బడి' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయి. ఈ పథకం కింద మొదటిదశలో మండలంలోని 15 పాఠశాలలను ఎంపిక చేశారు. వాటిలో కక్కిరేణి, జనంపల్లి ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేశారు. కక్కిరేణి పాఠశాల పనులు పూర్తయి ప్రారంభోత్సవం జరిగింది. జనంపల్లి పాఠశాల పనులు ఇటీవలే పూర్తయ్యాయి.

రూ.6.77లక్షలతో అభివృద్ధి..

మండలంలోని జనంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులతో కార్పొరేట్ స్కూల్‌ను తలపిస్తుంది. ప్రాథమిక పాఠశాలలో 54మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మన ఊరు– మనబడి కింద పాఠశాలలో రూ . 6.77లక్షల వ్యయంతో మరమ్మతులు చేయించారు. తరగతి గదుల గోడలకు పేయింటింగ్ వేసి రకరాల బొమ్మలను గీయించారు. మేజర్, మైనర్ మరమ్మతులతో పాటు విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు 27డ్యుయల్ డెస్క్ బేంచీలను, 7 గ్రీన్‌చాక్ బోర్డులను ఏర్పాటు చేశారు. దీంతో కార్పొరేట్ విద్యాసంస్థల భవనాలను తలపిస్తున్నాయి. పాఠశాలను చూసి గ్రామస్తులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మా బడి చాలా బాగుంది



మన ఊరు –మన బడి కార్యక్రమంలో భాగంగా చేపిట్టిన మరమ్మతులతో మా బడి రూపు రేఖలు మారాయి. తరగతి గదులలో అమర్చిన ఫ్యాన్లు, డ్యుయల్‌డెస్క్ బేంచీలు, గ్రీన్ బోర్డులు చాలా సౌకర్యవంతంగా ఉన్నాయి. బడి మందుభాగం మమ్మల్ని ఆహ్వానిస్తున్నట్లు అనిపిస్తుంది.

–సీహెచ్ పూజిత విద్యార్థిని

ఆహ్లాదకరంగా మారింది



మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చేపట్టిన పనులు పూర్తయ్యాయి. పాఠశాల రూపురేఖలు మారడంతో వసతులు మెరుగుపడ్డాయి. పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. విద్యార్థులను ఆకర్షించే విధంగా పాఠశాల రూపుదిద్దుకుంది.

– కె.సందీప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు

విద్యార్థుల సంఖ్య పెంచుతాం



ప్రభుత్వం పాఠశాలను అభివృద్ధి చేసింది. ప్రస్తుతతం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తాం. సంఖ్య ప్రతీ ఇంటింటి వెళ్లి చిన్నారులను బడికి రప్పించే ప్రయత్నం చేస్తాం.

– మేడబోయిన ఉపేందర్, ఎస్ఎంసీచైర్మెన్

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్



రాజాపేట : కుర్రారంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

భూదాన్‌పోచంపల్లి : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని చేనేత హౌజ్‌లో హైదరాబాద్‌లోని ప్రతిమ హస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరం ద్వారా సుమారు 2వందల మంది రోగులకు సాధారణ పరీక్షలతో పాటు బీపీ షుగర్, కీళ్లు, గుండె సంబంధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, మోటె రజిత రాజు, హాస్పిటల్ ప్రతినిధులు వెంకట్, అనిరుద్, మార్కెటింగ్ మేనేజర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని కుర్రారం గ్రామంలో నవోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిర్జాదిగూడ జేపీ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎండీ జైపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు జూకంటి మమత బాలస్వామి, గుంటి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహ రెడ్డి, డాక్టర్లు అంకుష్, భాస్కర్, మన్మోహన్ గౌడ్, నవోదయ యూత్ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి, సభ్యులు మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, మనేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో అన్యాయం

ఆలేరురూరల్ : డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో 2వ వార్డుకు అన్యాయం జరిగిందని ఆ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమగాని ప్రభు ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆలేరు మున్సిపాలిటీలో ఉన్న ప్రతి వార్డుకు ఐదారు ఇళ్లను మంజూరు చూస్తే రెండో వార్డుకు కేవలం రెండు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఉపాధ్యక్షుడు నల్లమాస కృష్ణ, గంగదారి ఉపేందర్, మల్లేషం, అంజయ్య, నర్సయ్య, చంద్రయ్య, సంపత్, సురేష్, శేఖర్, మల్లేషం, సాయిరాం, వరప్రసాద్, గంగాధర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ



బీబీనగర్ : రంజాన్ కానుకలు అందజేస్తున్న నాయకులు

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలోని ముస్లింలకు ఆదివారం రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత రాజేష్‌బాబు, వైస్ చైర్మన్ గణేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణవేణి, హఫీజ్, అఫ్రోజ్, అన్వర్, మున్న తదితరులు పాల్గొన్నారు.

నేడు రంజాన్ తోఫా పంపిణీ

రామన్నపేట : మండలంలోని పేద ముస్లింలకు రంజాన్ పండుగను పురష్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫా ను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వి.అంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా కక్కిరేణి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి తెలిపారు.

భూదాన్‌పోచంపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు ముస్లింలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రంజాన్ కానుకల పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వీరాబాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 29 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేయనున్నట్లు తెలిపారు.

వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలి



నిరసన దీక్షలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

వలిగొండ : వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని మండల సాధన సమితి అధ్యక్షుడు ఎలగందుల అంజయ్య అన్నారు. ఆదివారం మండల సాధన సమితి,అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొని మాట్లాడారు. మండలం చేయాలని 268రోజులుగా దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వేముల కొండను మండలంగా ప్రకటించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ లక్ష్మ్మ బాలయ్య, ఎంపీటీసీ సామ రాం రెడ్డి, నాయకులు రాం చందర్, రాములు, సత్తయ్య, నాగేష్, వెంకటేశం, శ్రీకాంత్, రవీందర్ పలువురు నాకులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గొంగిడి సునీత కృషి



మాట్లాడుతున్న నాగిర్తి రాజిరెడ్డి

రాజాపేట: ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి అన్నారు. ఆదివారం రాజాపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజాపేట మండలంలోనే రూ.13 కోట్ల రూ. 37లక్షలతో 66 చెరువులను మిషన్‌కాకతీయ పథకం కింద అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రూ.4కోట్లతో రఘునాథపురం వాగుపై చెక్‌డ్యామ్ నిర్మాణం, రూ.కోటి 47లక్షలతో చల్లూరు వాగుపై, రూ.కోటి 24లక్షలతో కాల్వపల్లి వాగుపై, రూ.47 లక్షల 75వేలతో నెమిల వాగుపై చెక్‌డ్యాములు, రూ.3కోట్ల 11లక్షలతో రఘునాథపురం వాగుపై బ్రిడ్జి నిర్మించినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మదర్ డెయిరీ డైరెక్టర్లు చింతలపురి వెంకట్‌రాంరెడ్డి, అర్కాల గాల్‌రెడ్డి, గొల్లపల్లి రాం రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు సంతోష్ గౌడ్, కోశాధికారి కటుకం స్వామి, బాలనర్సయ్య, ఆడెపు శ్రీశైలం, రేగు సిద్దులు, రాజు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు వినతి

యాదగిరిగుట్ట రూరల్: బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న తమ గ్రామానికి నష్టపహారం, పునరావాసం కల్పించాలని కోరుతూ లప్పానాయక్ తండా వాసులు ఆదివారం మంత్రి హరీశ్ రావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, కలెక్టర్ పమేలా సత్పతితో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. త్వరితగతిన పరిహారం అందేలా చర్య తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ సహకారంతో ప్యూరిఫైడ్ వాటర్

మోత్కూరు : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌కు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి సహకారంతో సరఫరా చేస్తున్న ప్యూరిఫైడ్ వాటర్‌ను ఆదివారం కంట్రోలర్ అనంతుల శ్రీనివాస్‌గౌడ్ పంపిణీ చేసి ప్రారంభించారు. వాటర్ కూలర్ ఏర్పాటు చేయగా బస్టాండ్‌లోని బోరు వాటర్‌తో కలుపడంతో ప్రయాణికులు తాగడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. ఈ విషయాన్ని రెడ్‌క్రాస్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా ప్యూరిఫైడ్ వాటర్ సరఫరా చేయిస్తున్నారని తెలిపారు. ప్రయాణికులకు వేసవి దాహాన్ని తీర్చుకోవాలని ఆయన కోరారు.



ప్రయాణికులకు నీళ్లు అందిస్తున్న కంట్రోలర్

కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

భువనగిరి : పట్టణంలో అగ్నిమాపక వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలు, రమేష్, శ్రీనివాస్, లక్ష్మయ్య, నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెక్క బాలకిషన్‌కు నివాళి

చౌటుప్పల్ : మండల పరిధిలోని చిన్నకొండూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చెక్క బాలకిషన్ మృతి చెందాడు. ఆదివారం బాలకిషన్ మృతదేహాన్ని మాజీ ప్రభుత్వ విప్ కర్నె ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామతారకు..

గుండాల : బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు దయ్యాల అరవింద్ మాతృమూర్తి దయ్యాల రామతార గంగాపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఎం.డి.ఖలీల్, గ్రామ సర్పంచ్ దార సైదులు, పీఏసీఎస్ డైరెక్టర్ మండడి రామకృష్ణారెడ్డి, నాయకులు సింగారం ఉప్పలయ్య, టి.శోభన్ బాబు, వెంకన్న, రాములు, అలీమ్, ఆంజనేయులు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1999–2000 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా కప్పి, మెమెంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గోదాసు ప్రబాకర్, ఆకిటి అమర్, ఆకిటి బస్వారెడ్డి, సంతోష్‌కుమార్, రాసమల్ల వెంకటేశ్, శ్రీనివాస్, మహేందర్ పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాల 2002–2003 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. అలనాటి గుర్తు జ్ఞాపకం చేసుకున్నారు. నాటి గురువులు కె.మహేందర్, యశ్వంత్, నర్సింహ్మచారి, నర్సిరెడ్డి, కిరణ్, చేపూరి నవీన్, పంచాక్షరి, పాండురంగాచారిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చరణ్, శాకీర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి డిగ్రీ కళాశాలలో 1997–2000 బ్యాచ్ బీఏ ఈపీపీ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒక్కరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తనకు విద్యా బోధన చేసిన అధ్యాపకులు చాగంటి బుచ్చయ్య, శేఖర్‌రెడ్డి, తూర్పు మల్లారెడ్డి, ప్రసాద్‌లను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బీర్ల అయిలయ్య, నోముల సిద్దు, ఉలిపే మల్లేశం, అనిత, మాధవి, శశికళ, మల్లేశం, శ్రీధర్‌రెడ్డి, సతీష్, శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



మోత్కూరు : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



భువనగిరి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పలువురికి ఆర్థికసాయం అందజేత



సంస్థాన్ నారాయణపురం : ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు



రామన్నపేట : ఆర్థికసాయం అందజేస్తున్న నార్మాక్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం : సంస్థాన్‌నారా యణపురంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పదవ తరగతి చదివిన శివతేజ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. 2001–02విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు సేకరించిన రూ.లక్ష నగదును ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు చిలువేరు రమేష్, ఉప్పల రవికుమార్, సూరపల్లి శ్రావణ్, బొడ్డుపల్లి శేఖర్ ఉన్నారు.

రామన్నపేట : కిడ్నీ సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నిధానపల్లికి చెందిన సల్ల రాజమల్లమ్మను ఆదివారం నార్మాక్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని టి. రేపాక గ్రామానికి చెందిన రైతు బండ యాదగిరి చెందిన కోళ్లఫారం ఇటీవల కూలిపోయింది. 1983–84పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రూ. 45వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, భిక్షమయ్య, రాజేశం, దశరథ, విజయరెడ్డి, రాంరెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లికి చెందిన ఎనుగుల లింగయ్య ఇటీవల మృతిచెదాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం వాకిటి అనంతరెడ్డి పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పాశం సత్తి రెడ్డి, సామ రాంరెడ్డి, రవి, సతీష్ , సుధాకర్, కిష్టయ్య, వెంకన్న, భిక్షపతి ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



కండువా కప్పుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

తుర్కపల్లి: మండలంలోని రుస్తాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు సవిరెడ్డి భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఆదివారం గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో ధర్మారెడ్డి, సుమంత్, యుగేంధర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి నర్సిరెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ బీరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ చైర్మన్‌కు సన్మానం

మోత్కూరు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన మోత్కూరుకు చెందిన డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డిని దత్తప్పగూడెం ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, బీఆర్ఎస్ నాయకులు కొంపెల్లి భాస్కర్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా లక్ష్మీనర్సింహా రెడ్డిని శాలువాతో సన్మానించారు.

పేరుకే క్రీడా ప్రాంగణాలు

- క్రీడా మైదానాల్లో కానరాని వసతులు, పరికరాలు
- అటువైపు కన్నెత్తిచూడని క్రీడాకారులు
- నిరుపయోగంగా మారుతున్న వైనం



పాచిల్ల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయని క్రీడా పరికరాలు



బండకొత్తపల్లిలో క్రీడా ప్రాంగణంలో మట్టికుప్పలు

గుండాల : యువత, చిన్నారులు క్రీడల్లో రాణించేలా ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పిం చింది. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగాణాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో 20 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు మండలంలో 15 గ్రామాల్లోనే క్రీడా మైదానాలను ఏర్పాటు చేశారు. వీటిల్లో చాలా చోట్ల స్కూళ్ల ప్రాంగణాల్లోనే క్రీడా మైదానాలు ఏర్పాటు చేయగా బ్రాహ్మణపల్లి, పాచిల్ల గ్రామాల్లో ఊరి బయట ఉన్న ప్రభుత్వ స్థలంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో యువకులు ప్రాంగణాలను వాడుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. మండలంలోని నూనెగూడెం, మాసాన్‌పల్లి, పెద్దపడిశాల, బూర్జుబావి, వంగాల గ్రామాల్లో ఇంకా క్రీడా మైదానాలు ఏర్పాటు చేయలేదు.

వసతుల్లేవ్.. పరికరాల్లేవ్..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏ క్రీడా ప్రాంగణంల్లో అవసరమైన వసతులు కల్పించలేదు. ఖోఖో, కబడ్డీ, వాలీ బాల్, లాంగ్ జంప్ కోర్టులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకోలేదు. కొన్ని చోట్ల లాంగ్ బార్, సింగిల్, డబుల్ స్తంభాలు ఏర్పాటు చేయలేదు. బండకొత్తపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ముందు క్రీడా ప్రాంగణం బోర్డు తగిలించారు. కానీ క్రీడా పరికరాలు, వసతులు కల్పించలేదు. క్రీడా ప్రాంగణాల చుట్టూ నీడనిచ్చే మొక్కలు నాటాల్సి ఉండగా ఎక్కడా నాటలేదు. కొన్ని చోట్ల నాటినా సంరక్షణ లేక ఎండిపోయాయి. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం, అధికారుల నిర్లక్ష్యంతో క్రీడాప్రాంగణాల పేరిట కోట్ల రూపాయలు వృథా అయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అసంపూర్తిగా ఉన్న క్రీడా ప్రాంగణాలను పూర్తి చేస్తాం

అసంపూర్తిగా ఉన్న క్రీడా ప్రాంగణాలను పూర్తి చేస్తాం. నూనెగూడెం, మా సాన్‌పల్లి, పెద్దపడిశాల, బూర్జుబా వి, వంగాల గ్రామాలలో త్వరలోనే క్రీడా ప్రాంగణాలు నిర్మించి యువకులకు అందుబాటులోకి తీసుకొస్తాం. ప్రభుత్వ నిబంధనల మే రకు క్రీడా ప్రాంగణాలలో మొక్కలు నాటుతాం

–శ్రీనివాసులు, ఎంపీడీఓ, గుండాల